


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 27 అక్టోబర్ 2024 5 పేజీలు




# నిర్లక్ష్యానికి నిలువుటద్దం రైల్వే బ్రిడ్జి నిర్మాణం

**సూర్య మోర్తాడ్**



గత మూడు సంవత్సరాల నుండి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. పూర్తి నిర్లక్ష్యానికి గురై, ప్రయాణికులకు శాపంగా మారింది. బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టక పోవడం వల్ల నిర్లక్ష్యానికి నిలువుటద్దంల మారింది. మోర్తాడ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్క నుండి రైల్వే స్టేషన్ వరకు లక్షల రూపాయలు వెచ్చించి సిసి రోడ్డు వేశారు. స్టేషన్ కు వెళ్లే రోడ్డు మధ్యలో బ్రిడ్జి నిర్మించాల్సింది ఉండగా అప్పుడు కేవలం క్రింది భాగంలో సిమెంట్ పైపులు అమార్చి మత్తడిని నిర్మించారు. మత్తడి నిర్మించిన ప్రదేశం నుండి మొండివాగు నీరు ప్రవహిస్తుంది. వర్షాకాలంలో ఈ వాగు ద్వారా విపరీతంగా వరద నీరు వస్తుంది. మొండివాగు ద్వారా ప్రవహించే వరద తాకిడికి మత్తడి తట్టుకుంటుందో లేదో అనే అంచనాలు వేయకుండానే మత్తడిని నిర్మించారు. మత్తడి నిర్మాణం జరిగిన ఆరు నెల ల్లోపే వర్షాకాలం వచ్చేసింది. ఆ సమయంలో వరద నీటి తాకిడికి తట్టుకోలేక మత్తడి ప్రక్కలకు బొంగలు పడటం ప్రారంభమైంది. బొంగలు పడి మట్టి కొట్టుకుపోవడం, మత్తడి ప్రమాదంలో ఉందని అధికారులు గమనించలేకపోయారు. బొంగలు పడిన ప్రదేశంలో మరమ్మత్తులు జరుపకుండానే అలాగే వదిలిపెట్టారు. రెండవ సంవత్సరం వర్షాకాలంలో విపరీతమైన వర్షాలు కురిశాయి. ఇక వరద నీటి ప్రవాహానికి సిమెంట్ పైపులతో సహా నామరుపాలులేకుండా మత్తడి కొట్టుకుపోయింది. దింతో రైల్వే స్టేషన్ కు ప్రయాణికులకు సంబంధాలు తెగిపోయాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు వరదలు వస్తూనే ఉన్నాయి. కొట్టుకుపోయిన మత్తడి భాగం భయంకరంగా మారిపోయింది. చెట్ల పొదలతో నిండిపోయింది. కనీసం కాలినడకన కూడా స్టేషన్ కు వెళ్లలేని పరిస్థితులు చోటుచేసుకొన్నాయి. మత్తడి కొట్టుకుపోయిన స్థలంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, ప్రయాణికులకు అనువుగా సౌకర్యాలు మెరుగు(మిగతా 2లో)



### బీ.సీ కమిషన్ పర్యటన

# నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

**నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి అభిప్రాయాలు సేకరణ**

**సూర్య నిజామాబాద్**

రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటన సందర్భంగా శనివారం ఐ.డీ.ఓ.సీలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలను కేటాయించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించి ఈ నెల 29న నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ (మిగతా 2లో)



# అడ్మిషన్ల భర్తీ అన్ని శాఖల సహకారంతో నిర్వహించాలి

- బిచ్కుంద లో ప్రభుత్వ ఐటిఐ/ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్
- ఈ నెల 30 తేదీ వరకు అడ్మిషన్స్
- మండల యువత సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ప్రభుత్వ ఐ.టీ. ఐ./అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ బిచ్కుంద లో ఈ సంవత్సరం నుండి కొత్తగా ప్రారంభిస్తున్న ఆరు ట్రేడ్ లలో అడ్మిషన్ ల భర్తీ అన్ని శాఖల సహకారంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున బిచ్కుంద మండలంలోని ప్రభుత్వ ఐ టి. ఐ. లో నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., బిచ్కుంద చుట్టు ప్రక్కల మండలాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, అన్ని గ్రూప్ లో అడ్మిషన్ ప్రక్రియపై ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ నెల 30 వరకు అడ్మిషన్స్ జరుగుతున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు.(మిగతా 2లో)



### టపాకాయల దుకాణాలకై

# డివిజనల్ స్థాయి అధికారి అనుమతి

**- ఇంచార్జి సిపి సింధుశర్మ**

**సూర్య నిజామాబాద్**



దీపావళి సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా సంబంధిత డివిజినల్ స్థాయి పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఇంచార్జ్ సి.పి సింధుశర్మ వెల్లడించారు. దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పేవారు సంబంధిత పోలీస్ డివిజినల్ అధికారి కార్యాలయం నుండి ధరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని వెల్లడించారు.సంబంధించిన ఇతర సమాచారం కోసం సంబంధిత డివిజినల్ స్థాయి అధికారిని సంప్రదించాలని (మిగతా 2లో)

# ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



సూర్య జుక్కల్ 2లో

# దేశానికి మతోన్మాద ప్రమాదం పొంచి ఉంది

**- కుల, మతాలను రెచ్చగొడుతున్న బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్**
**- సిపిఎం జిల్లా మహాసభలో రాష్ట్ర నాయకులు జ్యోతి**

**సూర్య, నిజామాబాద్**



దేశానికి మతోన్మాద ప్రమాదం పొంచి ఉందని, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కుల, మత తగాదాలు ముందేసుకుని కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ఒకరినొకరు దూషించుకుంటూ ప్రజా సమస్యలన్ని పక్కతోవ పట్టిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. జ్యోతి ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే చేస్తుంది తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని పైగా మతోన్మాద విధానాలని క్షేత్రస్థాయికి తీసుకొస్తూ ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. శనివారం సిపిఎం 23వ జిల్లా మహాసభలు నిర్వహించారు. సభ సందర్భంగా స్థానిక ధర్నా చౌక్ నుండి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో సిపిఎం రాష్ట్ర నాయకులు టి. జ్యోతి, పాలడుగు భాస్కర్, ఎస్. రమ, జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు, కార్యదర్శివర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, వెంకటేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సభకు అధ్యక్షులుగా రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ., దేశంలో నేటికీ మహిళలకు రక్షణ లేదని, బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలు రెండో తరగతి వ్యక్తులుగా చూడబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడి పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ సంస్థలకు, అంబాని, ఆదానికి ఊడిగం చేస్తుందని జ్యోతి అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6గ్యారెంటీలలో ఒక్క ఉచిత బస్సు సౌకర్యం మాత్రమే అమలవుతున్నదని, బస్సుల సంఖ్య సరిపోక మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమే డిమాండ్ చేశారు. సిపిఎం క్షేత్రస్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు మహాసభలు జరుపుకుంటున్న దశలో ఉన్నామన్నారు. గత మూడు సంవత్సరాల పనిని సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. సిపిఎం జిల్లా ఇన్చార్జి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు తక్కువ ఉన్నాయని, పరిశ్రమలు పెరిగితే నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. అధికారంలోకి రాకమందు టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బోధన్ బోధన షుగర్ ఫ్యాక్టరీ, నిజాం కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని నమ్మ పలికారని ఆరోపించారు. ఎంపీ అర్వింద్ ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చారని, అయినా ఐదు సంవత్సరాలలో చేయలేకపోగా మళ్లీ ఎన్నికలు వచ్చినప్పుడు కలబొల్లి మాటలు, మాయ మాటలు చెప్పి మళ్లీ ఎంపీ అయిండని ఆరోపించారు. ఇంతవరకు ఆ ఊసే ఎత్తటం లేదు. రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్. రమ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సంఖ్యలో బీడీ కార్మికుల పనిచేస్తున్నారని, శ్రమని నిరంతరం స్వేచ్ఛగా దోపిడీ చేస్తున్నారని అన్నారు.అందుకు ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, జిల్లా కార్యదర్శి సిర్పలింగం పాటలతో అలరించారు.



# ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సేవ, మాకు ఆదర్శం

**- ఎమ్మెల్యే సమక్షంలో ఎల్లారెడ్డి లోని పలు గ్రామాలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని ఎల్లారెడ్డి జంగమయ్య పల్లి బ్రాహ్మణపల్లి, వెళ్ళుట్ల అన్నసాగర్, గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మున్సిపల్ చైర్మన్, రజిత వెంకటరామిరెడ్డి కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్మోహన్ హైదరాబాదులోని తన నివాసంలో బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన మాజీ సర్పంచులకు ఎంపిటిసిలకు నాయకులకు శాలువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పాలకుల పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పాలలోకి రాగానే 8 నెలల్లోనే రైతులకు అలాగే ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను అమలులో సఫలమైందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆకర్షితులై పార్టీలో చేరుతూ ప్రజా ప్రభుత్వంలో తమ వంతు పాలుపంచుకుంటున్నారని ఎమ్మెల్యే మదన్మోహన్ తెలిపారు. రైతుల కోసం రెండు లక్షల రుణమాఫీ పెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో, లక్ష రూపాయల రునమాఫీ చేయడానికి దఫాలుగా మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు ఎంతో ఇబ్బందులు పడ్డాడని అయినా లక్ష రూపాయల రుణమాఫీ కాకుండా ఎంతో మంది రైతులు నిరుత్సాహపడి ఆందోళన చెందారని, అటువంటి సమస్య రాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకతాటిగా రెండు లక్షల రుణమాఫీ చేశారని త్వరలోనే రైతులకు రైతుబంధు కూడా దీపావళి కానుక అందించే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో అర్ధఅంతరంగా ఆగిన బస్టాండ్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి పనులను త్వరలోనే పనులు పూర్తివంతంగా అయ్యేవిధంగా ప్రత్యేక నిధులు సమకూర్చి పనులు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదును పకడ్బందీగా చేపట్టాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పైడి ఎల్లారెడ్డి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



లక్ష్యానికి మించి భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వరకు పార్టీని బలోపేతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని జప్తి జన్కంపల్లి గ్రామంలో బిజెపి పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీజేపీని గ్రామాల్లో బలోపేతం చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకో బీజేపీ అభ్యర్థులు తమ సత్తా చాటాలని సూచించారు. అనంతరం గ్రామస్తులు, యువకులకు బిజెపి సభ్యత్వాన్ని నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షుడు మేకల అనుమండ్లు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆకుల కిష్టయ్య, మండల బిజెవైఎం ప్రధాన కార్యదర్శి రాజు, గ్రామ అధ్యక్షులు గోపాల్, నాయకులు విష్ణు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాటుకు అహల్య భాయ్ హెూల్కర్‌గా నామకరణోత్సవం

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి గోదావరి నది ఒడ్డున గల పుష్కర ఘాట్ నూతనంగా అహల్య బాయ్ హెూల్కర్ గా నామకరణ ఉత్సవాన్ని చేపట్టినట్లు తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్ జీ పేర్కొన్నారు. శనివారం గోదావరి నది ఒడ్డున గల పుష్కర ఘాటుకు నామకరణోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 250 క్రితం రాణి అహల్య బాయ్ వోల్కర్ శివాలయాన్ని కట్టించారని, 300 వ శతాబ్ది సందర్భంగా ఘాటుకు ఆమె పేరు అయినటువంటి రాణి హోలియా భాయ్ వోల్కర్ గా నామకరణోత్సవం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం పుష్కర ఘాటులో ఉన్నటువంటి చెత్తచెదారాన్ని శ్రమదానంతో శుభ్రం చేయడం జరిగింద న్నారు. 27వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పూజ ధర్మచార్యుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమ్మేళనానికి రాష్ట్రంలోని సాధుసంతులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త సృజన్ కార్యదర్శి, జిల్లా కన్వీనర్ గంగ నరసయ్య, గజానంద్, విజయ్, గణపతి, బాల శేఖర్ స్థానికులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పేటలో బంద్ విజయవంతం

**- బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన వ్యాపారస్థులు**
**- హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
**- ఎల్లారెడ్డి సీఐ ఆధ్వర్యంలో పోలీసు బందో బస్తు**

**సూర్య, నాగిరెడ్డి పేట్**



హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా నాగిరెడ్డిపేట్ మండల హిందూ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో బంద్ పూర్తిగా విజయవంతమైంది.మండల కేంద్రంలోని వ్యాపారులు ఉదయంనుంచి సాయంత్రం వరకు స్వచ్ఛందంగా తమ తమ దుకాణాలను, హెూటళ్లను, మూసి ఉంచి బంద్ కు తమ పూర్తి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా జై శ్రీరాం నినాదాలతో మండల కేంద్రం హెూరెత్తింది. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తే, హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేదిలేదని హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, స్థానిక ఎస్సై మల్లారెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అద్యక్షుడు శ్రీకాంత్, మాజీ అద్యక్షుడు హన్మండ్లు, నాయకులు దేవి సింగ్, సంతోష్, గోపాల్, గంపల వెంకయ్య, రాజు, వంశీ గౌడ్, కిషోర్, ప్రవీణ్ గౌడ్, నాగరాజు, సత్యం, వెంకట్ గౌడ్, చందు, శ్రీనివాస్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య-బిక్కనూర్**



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మల్లయ్య ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఈనెల 17వ తేదీన గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి తరలించి, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

## సీఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ను బాధితులకు అందించిన ఎస్సై

**సూర్య ఎల్లారెడ్డి**



సి ఇ ఐ ఆర్ సాఫ్ట్వేర్ పోర్టల్ ద్వారా బాధితులు పోగొట్టుకున్న సెల్ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్న ఫోన్లను ఫిర్యాదుదారులకు శనివారం అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిపల్‌కి చెందిన బోడంపల్లి అనిల్ కుమార్, ఎండి వాజిద్ ఖాన్, ఎండి కలిముద్దీన్ తన రెడ్మీ, వివో నమూన సెల్ ఫోన్లు 2/అక్టోబర్ 2024 నాడు ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేశారని, అదేవిధంగా ఆయా గ్రామాల కు చెందిన నమూనా సెల్ ఫోను 2 అక్టోబర్ 2024 న ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేశారని వీరి ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని ఇరువురు బాధితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సెల్ ఫోన్లు అందజేశామని తెలిపారు.

## ఎల్లారెస్ ప్లాట్లను పరిశీలించిన ఎంపిఓ

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ఎల్లారెస్ ప్లాట్లను పరిశీలిస్తున్నట్లు శనివారం లింగంపేట్ ఎంపీఓ మలహరి తెలిపారు. లేఅవుట్లు లేకుండా విక్రయించిన ప్లాట్లను 2020 సంవత్సరంలో ఎల్లారెస్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయడం గురించి అక్షాంశాలు రేఖాంశాలతో ప్లాట్ల హద్దులు గుర్తిస్తు పొజిషన్ పైన లబ్ధిదారుడు ఉన్నడా లేదా అని చూస్తున్నామని పేర్కొన్నారు. కాల్వ పక్కనున్న ప్లాట్ ను కూడా హద్దులు గుర్తిస్తున్నమన్నారు. వీరి వెంట లింగంపేట్ గ్రామపంచాయతీ సిబ్బంది బట్టు సాయిలు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు వృద్ధురాలు మృతిలి

**సూర్య,మాక్లూర్**



ప్రమాదవశాత్తు వృద్ధురాలు చెరువులో పడి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని కల్లెడ గ్రామ చెరువులో శుక్రవారం మోతే గంగుబాయి (90) అనే వృద్ధురాలు చెరువులో బట్టలు పిండటానికి వెళ్లి కాలు జారీ పడి మృతి చెందడం జరిగింది.మృతురాలి కుమారుడు బోజన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# భవిష్యత్తులో అవసరానికి ఉపయోగపడే విద్యను అభ్యసించాలి

## - మద్నూరు జిల్లా పరిషత్ పాఠశాల తనిఖీ, విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్





**సూర్య, కామారెడ్డి**

పాఠశాల విద్యను పూర్తిచేసిన తరువాత భవిష్యత్తులో అవసరానికి అనువైన విద్యను అభ్యసించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున మద్నూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదవతరగతి విద్యను అభ్యసిస్తున్న తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులు చదువుతున్న పుస్తకాలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి అయిన తర్వాత ఏం చేస్తారు అని విద్యార్థులను అడుగగా, ఇంటర్ విద్యను అభ్యసిస్తామని వారికి సమీపంలోని గ్రామాల్లోగల కళాశాలల్లో చేరుతామని తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాం ప్రతీ ఒక్క విద్యార్థి ధరించాలని సూచించారు. హాస్టల్ లో భోజనం ఎలా వుంటుంది అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయా మెడికల్ ఆఫీసర్ ఆనంద్ జాదవ్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని జనరల్ వార్డ్, ఫ్యామిలీ ప్లానింగ్ వార్డ్, స్టార్స్ రూం లను పరిశీలించారు. ఆసుపత్రిలోని వైద్య అధికారులు, సిబ్బంది లకు సంబంధించిన హాజరు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. నెలవారీ ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ, ప్రతీ నెలా 10 నుండి 15 వరకు ప్రసవాలు జరుగుతున్నాయని, ఆసుపత్రుల్లో స్టాఫ్ నర్సుల కొరత ఉందని తెలిపారు. అనంతరం తహాసిల్ కార్యాలయం లోని రికార్డు గదిని సందర్శించారు. అనంతరం సలబాత్పూర్ ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం సేకరణ జరుగుతున్నదని, మహారాష్ట్ర నుండి ధాన్యం రవాణా కాకుండా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని తెలిపారు. అదేవిధంగా మహారాష్ట్రా లో శాసనసభ ఎన్నికల దృష్ట్యా పోలీసులు మన జిల్లా, రాష్ట్రం గుండా వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ముజీబ్, ఇన్చార్జి ఎంపీడీఓ బి.వెంకట నరసయ్య, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకు అంత వాటా కావాలి

## - జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విఠల్ ముదిరాజ్ ప్రభుత్వానికి డిమాండ్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మేమెంతో మాక్కూడా అంత వాటా కావాలని ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ విట్టల్ ముదిరాజ్ ప్రభుత్వా నికి డిమాండ్ చేశారు.ఆయన శుక్రవారం బీసీ కుల గణన, కుటుంబాల సర్వే పై కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో నిర్వహించిన అన్ని కుల సంఘాల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలంలోని గ్రామ అధ్యక్షులు కమిటీ ప్రతినిధులు బీసీ కుల సమగ్ర సర్వేలో పాల్గొని వచ్చే అధికారులకు మన ముదిరాజ్ గురించి తెలియజేయాలని ముదిరాజ్ జాతికి స్పష్టమైన అవగాహన కల్పించాలని కోరారు.కుల గణన జరగడం వల్ల జిల్లాలో ముదిరాజ్ జాతి ఎంత సంఖ్యలో ఉన్నారో తేలిసి పోతుందని పేర్కొన్నారు. సర్వే కోసం అధికారులు గ్రామానికి వచ్చిన సమయంలో ముదిరాజ్ కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండి సమగ్ర సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లు వారికి తెలియ జేస్తూ పేరు తర్వాత ముదిరాజ్ అని,రాయించాలన్నారు. కులం పేరు కూడా ఒకేరకంగా ముదిరాజ్ అని రాయించాలని తెలిపారు. జిల్లా అంతట ముదిరాజుల అందరిది ఒకే కులం అన్నారు.ప్రతి ముదిరాజ్ యువత, మహిళలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు బాధ్యత గా భావించి తమ తమ గ్రామాల్లో సర్వే పై కుల సంఘాలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో ఉపాధి అవకాశాలు ఆర్థిక అక్షరాస్యత శాతంలో రాజకీయ, భాగస్వామ్యంలో వాటా ను పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. రిజర్వేషన్తో ముదిరాజ్ జాతికి తీవ్రంగా అన్యాయం జరుగుతుంటే నాకెందుకులే అని అనుకుంటే ముదిరాజ్ జాతికి తీవ్రంగా నష్టం కలిగించే వారిమైత మన్నారు. వీరి వెంట జిల్లా ఉపాధ్యక్షులు తూర్పు రాజు ముదిరాజ్, బాన్సువాడ మండల అధ్యక్షులు లింగమేశ్వర్ ముదిరాజు,రమేష్ ముదిరాజ్,భాస్కర్ ముదిరాజ్, సాయులు ముదిరాజ్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో సిసి రోడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని ఎనిమిది, తొమ్మిది పదవ వార్డుల పరిధిలో సిసి రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు పట్టణంలోని ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ, వార్డులలో వేయాల్సిన సిసి రోడ్లకు సంబంధించి స్థలాన్ని ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు వార్డులలో సిసి రోడ్లు వేయనున్నట్లు చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ వినోద్, కాంగ్రెస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్, గాదే తిరుపతి, అల్లం శ్రీనివాస్, జంగం నీలకంఠం, సుభాష్ అప్ప, సంగని పోచయ్య ఉన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన లింగంపేట్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట**



లింగంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ను హైదరాబాద్ తన నివాసంలో కలిశారు. లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ కొండాపూర్ తాండల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి పలు గ్రామాల అభివృద్ధిపై ఎమ్మెల్యే తో మాట్లాడడం జరిగిందని లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినవారు నియోజ కవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి మతుర గోవింద్, పిల్లి శీను, రవి, కిషన్ ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర బీజేపీ నాయకులు పైడి ఎల్లారెడ్డి

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలో ఇటీవల మృతి చెందిన పలు మృతుల కుటుంబా లను శనివారం రాష్ట్ర బీజేపీ నాయకులు, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి పరామర్శించారు. మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన యవ రైతు మంద వెంకటేష్ పిడుగు పాటుకు గురై మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని పైడి ఎల్లారెడ్డి పరామర్శించారు. మండలంలోని గోపాల్ పేట్ కు చెందిన ఇంటర్ విద్యార్థీ పోసన్న గారి కృష్ణ గురువారం రాత్రి పాము కాటుకు గురై మృతి చెందగా, మృతుని కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అలాగే వాడీ గ్రామానికి చెందిన కోడె బీరయ్య, మాసానిపల్లి గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి, మెల్ల కుంట తండాకు చెందిన అంగోత్ సువాలి బాయి అనారోగ్యం కార ణంగా మృతి చెందారు. మృతుల కుటుంబాలను పైడి ఎల్లారెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయ న వెంట స్థానిక మాజీ ఎంపీపీ రాజ్ దాస్, మండల బీజేపీ నాయకులు దేవి సింగ్, హన్మండ్లు తదితరులున్నారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ వికాస్ మహత్

**సూర్య, ఎడపల్లి**



ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహత్ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్గా బాధ్యతలు చేపట్టినటువంటి మొదటిసారి ఎడపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో పలు అంశాలపై మాట్లాడారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డిటి అనూష, ఆర్ ఐ, జయప్రకాష్, సర్వేయర్ రమేష్, రఘు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బ్యాడ్మింటన్ లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసిన జిల్లా ఎస్పీ సింధు శర్మ

**సూర్య, కామారెడ్డి**



పోలీస్ అమరవీట్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించినట్లు పట్టణ ఎస్ హెచ్ ఓ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గెలుపొందిన టీంలకు బహుమతులను జిల్లా ఎస్పీ సింధు శర్మ చేతుల మీదుగా ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని పోలీసులు విధి నిర్వహణలో ముందుంటారని ప్రజల ప్రాణాలను కాపాడడంలో పోలీసుల సేవలు అత్యంత విలువైనవని ఆమె అన్నారు. శనివారం సాయంత్రం బ్యాడ్మింటన్లొ గెలుపొందిన టీంలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర రావు, పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రమాదవ శత్తు చెరువులో పడి మహిళ మృతి

**సూర్య, ఎడపల్లి**



అంబంటి నాగమణి వయసు (56) సంవత్సరాలు, గ్రామం, ఎడపల్లి,నిన్నటి రోజున సాయంత్రం కలకృత్యలకని వెళ్లి రాత్రి వరకు కూడా రాకపోయేసరికి, శనివారం ఉదయం చుట్టూ ప్రక్కల వెత్తుకగా, పెద్ద చెరువు నందు శవంగా ఉన్నదని ప్రమాదవశాత్తూ అందులో పడి చనిపోయారాణి కొడుకు అబంటి నాగరాజు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, విచారణ కోసం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

# ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య రెంజల్**

పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఇ.సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు మండలంలోని దూపల్లి గ్రామ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి, ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. వారి వద్ద నుండి 6,130/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు ఎంపికైన తలమడ్ల విద్యార్థులు

## - గిల్షన్, శ్రీనిధి అభినందించిన ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి

**సూర్య, రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల ఉన్నత పాఠశాలలో చదువుచున్న 10 వ తరగతి విద్యార్థులు గిల్షన్ SGF అండర్ -17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు, రంగా శ్రీనిధి SGF అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఈ నెల 28, 29,30 తేదీలలో గోదావరిఖని, పెద్దపెల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు వచ్చే నెల 3, 4, 5 వ తేదీలలో నిర్వహిస్తారని ప్రధానో పాధ్యాయులు తెలిపారు. అద్భుత ప్రదర్శనలు చేసి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు గిల్షన్, శ్రీనిధిలను మరియు నిరంతరము కృష్ణచేస్తున్న వ్యాయాకు ఉపాధ్యాయులు బాలయ్యను ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి ఉపాధ్యాయులు భగత్, చక్రపాణి, దయాకర్, ఆంజనేయులు, జి.నారాయణ, ప్రభాకర్, యస్. నారాయణ, వనిత, నర్సింహరెడ్డి, అనిత, నర్సింములు, రజిత, అభినందించారు.

# ఐఎంఏ మాజీ అధ్యక్షులకు ఘనంగా వీడ్కోలు

## - నూతన అధ్యక్షులుగా రాధా రమణ

**సూర్య, కామారెడ్డి**



కామారెడ్డి ఐఎంఏ మాజీ అధ్యక్షు లకు ఘనంగా వీడ్కోలు కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డాక్టర్ అరవింద గౌడ్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షులు డాక్టర్ రమణ సేవలు అమోఘమైనవని ఏ చిన్న సమస్య వచ్చినా నేనున్నానంటూ స్పందించి ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేశారని అందుకు ఆయనను అయ్యే తరపు నుండి ఘనంగా సన్మాని స్తున్నాం అన్నారు. అనంతరం ఐఎంఏలో అధ్యక్షుని పదవీకాలం సంవత్సరం ఉంటుందని, మిగతా సభ్యుల కాలం రెండు సంవత్సరాలు ఉంటుం దని రమణ సంవత్సర కాలంగా అధ్యక్షులు కొనసారాని ప్రస్తుతం నూతన అధ్యక్షులుగా డాక్టర్ రాధా రమణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పవన్, సీనియర్ డాక్టర్లు డాక్టర్ రామలింగం, డాక్టర్ శ్యామ్, డాక్టర్ వెంకట్రాజం, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ కేబీఎన్ రెడ్డి, డాక్టర్ నరేంద్రరావు, డాక్టర్ వెంకటేశ్వర గౌడ్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్, డాక్టర్ వెంకట్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరం....సుమధురం...ఆర్మూర్ పట్టణం

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ పట్టణం చూడముచ్చటగా మారిపోయింది. ఎటు చూసినా అందాలతో సుందరంగా తయారయింది. పట్టణ నడిబొడ్డులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం. మున్సిపల్ పరిధిలో జాతీయ రహదారులను కలుపుకొని మామిడిపల్లి పెర్కిట్ గ్రామాల్లో ఏ మూల కెళ్లిన సిసి రోడ్లు, డాంబర్ రోడ్లు దర్శనమిస్తాయి. పట్టణ కూడలిలో



నిర్మించిన క్లాక్ టవర్, 100 ఫీట్ల జాతీయ జెండా తలమానికంగా నిలిచింది. నవనాథ సిద్దుల గుట్ట ప్రకృతి అందాలతో పులకరిస్తోంది. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ వర్గాలకు కలిపి సుమారు 13 మండలాలు, ఆయా గ్రామాల ప్రజలకు ఉపయోగపడే రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం , పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల డివిజన్ స్థాయి కార్యాలయాలు ఉన్నాయి. 100 పడకల ఆసుపత్రి తో పాటు సీనియర్ సివిల్, జూనియర్ సివిల్ జడ్జ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు కేంద్ర బిందువు. అంతేకాకుండా రాజకీయ పరంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో శాసించగలిగే నాయకత్వం ఇక్కడ ఉంది.



### - పర్యాటక స్థలాన్ని సంతరించుకున్న సిద్దుల గుట్ట.

ఆర్మూర్ పట్టణం చుట్టూ ఇండ్లు, రోడ్ల మధ్యలో ప్రకృతి అందంగా నిలిచింది నవనాథ సిద్దుల గుట్ట. గుట్ట పైకి ఎక్కడానికి చక్కటి రోడ్డు కలిగి ఉంది. గుట్టపై శ్రీరాముడు వెంకటేశ్వర శివ దేవాలయాలు ఉన్నాయి. నిత్యం పర్యాటకుల సందర్శనతో సందడి కలిగి ఉంటుంది. గుట్టలోని సొరంగాలలో ఆలయాలు వెలయడం చూడ ముచ్చటగా ఉంటాయి.

### - ఉద్యమాల అడ్డ అంబేద్కర్ చౌరస్తా.

పట్టణ నడి బొడ్డులో ఏర్పాటుచేసిన అంబేద్కర్ చౌరస్తా ఉద్యమాలకు అడ్డగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువజన సంఘాలు, ఆర్టీసీ కార్మికులు, విద్యుత్ తదితర శాఖల ఉద్యోగులు నిరసనలు, మానవహారం, వినతి పత్రాలు సమర్పించడం వంటి కార్యక్రమాలకు నిలయం.

### - దేశభక్తికి మారుపేరుగా నిలిచిన జాతీయ జెండా.



కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన 100 ఫీట్ల జాతీయ జెండా పట్టణానికే తలమానికంగా మారింది. నిత్యం జాతీయ జెండా ఎగురుతూ దేశభక్తిని చాటడానికి నిదర్శనంగా మారింది.

### - పేరు గాంచిన క్లాక్ టవర్..

ఇతర గ్రామాల నుండి ఆర్మూర్ పట్టణానికి వచ్చిన వారికి వెంటనే అడ్రస్ తెలియాలంటే క్లాక్ టవర్ పేరు చెబుతారు. క్లాక్ టవర్ లో ఏర్పాటుచేసిన గడియారం గంట గంటకు టైం చెబుతూ ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని వివరిస్తూ అవగాహన



కల్పించడం ఆసక్తిగా మారింది.

### - డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు..

సుమారు 60 కిలోమీటర్ల దూర ప్రాంతంలోని గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న డివిజన్ స్థాయి కార్యాలయాల ముఖ్య కేంద్రం. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు అందుబాటులో ఉన్న పట్టణం.

### - ముఖ్య కూడలిలో విగ్రహాల ఏర్పాటు..

ఆర్మూర్ ప్రాంతంలో ప్రజా సేవకు అంకితమై అమరులైన ముగ్గురి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మామిడిపల్లి చౌరస్తా నుండి ఆర్మూర్ లోపలికి వస్తుండగా మాజీమంత్రి దివంగత ఏలేటి మహిపాల్ రెడ్డి విగ్రహం. నిజామాబాద్ వైపు నుండి ఆర్మూర్ లోపలికి వస్తుండగా మాజీ మండల అధ్యక్షుడు దివంగత నేత యాల్ల రాములు విగ్రహం. పట్టణ నడిబొడ్డులో మాజీ మంత్రి దివంగత నేత అర్గుల్ రాజారాం విగ్రహాలను స్మరణర్థం ఏర్పాటు చేశారు.

### - జాతీయ రహదారి కూడలిగా నిలిచిన పెర్కిట్

.. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మామిడిపల్లి గ్రామాలు జాతీయ రహదారుల కూడలిలుగా నిలిచాయి. పెర్కిట్ గ్రామం ఏడవ నెంబరు జాతీయ రహదారి, 63వ నెంబరు జాతీయ రహదారులు కలిసి ఉంటాయి. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్ జిల్లాలకు వెళ్లే మార్గాలకు బస్సు సౌకర్యం ఉంటుంది.

### - ప్లాస్టిక్ నిర్మూలన శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి...

**మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య శ్రీనివాస్.**



ఆర్మూర్ మున్సిపల్ పరిధి లో శానిటేషన్, ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రత్యేక కృషి. నిరంతరం 36 వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ ద్వారా శానిటేషన్ చేయడం జరుగుతుంది. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా ప్రతినెల 1 వ తేదీ నా జీతాలు ఇస్తున్నా ం. 100% పన్నులు వసూలు చేసి జిల్లా స్థాయి లో ముందు వరుసలో నిలిచాం . 36 వార్డుల్లో డ్రైనేజీ, సిసి రోడ్ల కోసం నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాము. ఒక్కో వార్డులో సుమా రు 20 నుండి 30 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేస్తాం. ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో పాటు స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అండ దండలతో అభివృద్ధిని సాధిస్తాం.



## సీజ్ చేసిన వాహనాలకు వేలం

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ డివిజన్ పరిధిలోని బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల పరిధిలో సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 29 న వేలం వేస్తున్నట్లు ఎంవిఐ వివేకానంద రెడ్డి శనివారం తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా రవాణాశాఖ అధికారులు సీజ్ చేసి వివిధ చోట్ల ఉంచిన వాహనాలకు నోటీసులు పంపిన వాటి యజమానులు రాకపోవడంతో అధికారుల ఆదేశం మేరకు వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఆటోలు, రోడ్డు రోలర్, మినీ గూడ్స్ వాహనాలు, గూడ్స్ వాహనాలు, బొలెరో, స్కూలు బస్సులు, మోటార్ సైకిళ్ళు. అదేవిధంగా ఆర్మూర్ బస్ స్టాండ్, నందిపేట్, మోర్తాడ్, బాల్కొండ పోలీస్ స్టేషన్ల తో పాటు ఇతర స్టేషన్లో ఉన్న వాహనాలకు వేలం వేస్తామని పేర్కొన్నారు. ఈనెల 29 న "యాప్ ఇన్ వేర్ ఇన్" ద్వారా ఎక్కడ ఉన్నవి అక్కడే వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలంపాట ఆర్మూర్ వాహన తనిఖీ అధికారి కార్యాలయం కాలనీ యూనిట్ ఆఫీస్ లో మధ్యాహ్నం మూడు గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎంవిఐ వివరించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య, మాక్లూర్**

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండలంలోని రాంచంద్రపల్లి గ్రామ శివారులో అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనదారులు సయ్యద్ ఫిరోజ్,సయ్యద్ మౌలన లు పని మీద కామారెడ్డి వెళ్లి వస్తుండగా సయ్యద్ ఫిరోజ్ అతివేగంగా,అజాగ్రత్తగా ద్విచక్ర వాహనం నడపడంతో సయ్యద్ మౌలన తలకు ఇతర చోట్ల బలమైన గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. మృతుడు ఎడపల్లి మండలం జాన్కంపేట గ్రామ వాసి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## వేధింపులపై కేసు నమోదు చేసిన పోలీసులు..!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎర్రమన్నుకుచ్చ లో ఉండే శ్యామల అనే ఫిర్యాదుదారురాలు భర్త నాలుగు నెలల క్రితం చనిపోగా అప్పటినుండి తన అత్తమామలు అయినా శారద మోహన చారి తో పాటు ఆడపడుచు అయిన కళ్యాణి ఆడపడుచు భర్త రాజేష్ కు వరసకు చిన్న అత్త, మామలైన సుమంగళ భీష్మచార్యులు అందరూ కలిసి ఫిర్యాదు దారురాలిని ఎల్లారెడ్డి నుంచి వెళ్లిపోయి ఎక్కడైనా బతకమని గత కొన్ని రోజుల నుంచి వేధిస్తూ ఆమెను తిట్టి కొడుతున్నారని ఇట్టి విషయమై పలమార్లు పంచాయతీ పెట్టిన వినకపోవడంతో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో శని వారం ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఫోటో ఆఫ్ ద డే

**సూర్య- బిక్కనూర్**

### బతుకు చిత్రం... జీవన బండి లాగుతున్న మహిళ



## చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య నిజామాబాద్**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల 2024 పోస్టర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. బాల-బాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోరకై నవంబర్ 7న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయిల్లో సైన్స్ టెస్ట్ (సంబు రాలు) నిర్వహించడం జరుగుతుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్య దర్శి పులి జైపాల్ తెలిపారు. ఈ పరిక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలు డిసెంబర్ 14,15,16 తేదిల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాస రాజేశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీహరి ఆచార్య, తుక్కడి నారాయణ, కోశాధికారి పండరి, న్యాయవాదులు శంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.